# కీర్తన 19

ప్రధానగాయకునికి. దావీదు కీర్తన.

ఆకాశములు దేవుని మహిమను వివరించియున్నవి; అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది.

2 పగటికి పగలు బోధచేయుచున్నది; రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది

3 వాటికి భాషలేదు మాటలు లేవు వాటి స్వరము వినబడదు

4 వాటి కొలనూలు భూమియందంతట వ్యాపించియున్నది; లోకదిగంతములవరకు ప్రకటనలు
బయలువెళ్లుచున్నవి, వాటిలో ఆయన సూర్యునికి గుడారము వేసెను.

5 అతడు తన అంతఃపురములోనుండి బయలుదేరు పెండ్లికుమారునివలె ఉన్నాడు; శూరుడు పరుగెత్త
నుల్లసించునట్లు తన పథమునందు పరుగెత్త నుల్లసించుచున్నాడు

6 అతడు ఆకాశమున ఈ దిక్కునుండి బయలుదేరి ఆ దిక్కువరకు దానిచుట్టు తిరిగి వచ్చుచున్నాడు
అతని వేడిమికి మరుగైనది ఏదియులేదు

7 యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లజేయును
యెహోవా శాసనము నమ్మదగినది. అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును

8 యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి హృదయమును సంతోషపరచును
యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది, అది కన్నులకు వెలుగిచ్చును.

9 యెహోవాయందైన భయము పవిత్రమైనది, అది నిత్యము నిలుచును
యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి.

10 అవి బంగారుకంటెను విస్తారమైన మేలిమి బంగారుకంటెను కోరదగినవి
తేనెకంటెను జుంటితే తేనెధారలకంటెను మధురమైనవి.

11 వాటివలన నీ సేవకుడు హెచ్చరిక నొందును
వాటిని గైకొనుటవలన గొప్ప లాభము కలుగును.

12 తన పొరబాటులు కనుగొనగలవాడెవడు?
నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషినిగా తీర్చుము.

13 దురభిమాన పాపములలో పడకుండ నీ సేవకుని ఆపుము, వాటిని నన్ను ఏలనియ్యకుము
అప్పుడు నేను యథార్థవంతుడనై అధికద్రోహము చేయకుండ నిందారహితుడనగుదును.

14 యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమును
నీ దృష్టికి అంగీకారములగును గాక

# Psalms 19

To the chief Musician, A Psalm of David.

1 The heavens declare the glory of God; and the firmament sheweth his handywork.

2 Day unto day uttereth speech, and night unto night sheweth knowledge.

3 There is no speech nor language, where their voice is not heard.

4 Their line is gone out through all the earth, and their words to the end of the world. In them hath he set a tabernacle for the sun,

5 Which is as a bridegroom coming out of his chamber, and rejoiceth as a strong man to run a race.

6 His going forth is from the end of the heaven, and his circuit unto the ends of it: and there is nothing hid from the heat thereof.

7 The law of the LORD is perfect, converting the soul: the testimony of the LORD is sure, making wise the simple.

8 The statutes of the LORD are right, rejoicing the heart: the commandment of the LORD is pure, enlightening the eyes.

9 The fear of the LORD is clean, enduring for ever: the judgments of the LORD are true and righteous altogether.

10 More to be desired are they than gold, yea, than much fine gold: sweeter also than honey and the honeycomb.

11 Moreover by them is thy servant warned: and in keeping of them there is great reward.

12 Who can understand his errors? cleanse thou me from secret faults.

13 Keep back thy servant also from presumptuous sins; let them not have dominion over me: then shall I be upright, and I shall be innocent from the great transgression.

14 Let the words of my mouth, and the meditation of my heart, be acceptable in thy sight, O LORD, my strength, and my redeemer.